క్లుప్తంగా

గోపాలపురంలో వనితను భారీ మెజార్టీతో గెలిపించాలి



వేంపాడులో పార్టీ నాయకులను సమన్వయపరుస్తున్న జీవీ

ద్వారకాతిరుమల: వైఎస్సార్ సీపీ నాయకులు సమన్వయంతో పనిచేస్తూ, పార్టీ గెలుపునకు కృషి చేయాలని ఆ పార్టీ గోపాలపురం నియోజకవర్గ పరిశీలకులు గన్నమని వెంకటేశ్వరరావు(జీవీ) సూచించారు. మండలంలోని దొరసానిపాడు, వేంపాడు గ్రామాల్లో సోమవారం ఆయన పార్టీ ముఖ్య నాయకులతో సమావేశాలు నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో గోపాలపురం ఎమ్మెల్యేగా రాష్ట్ర హోం శాఖ మంత్రి తానేటి వనితను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ చెలికాని రాజబాబు, జెడ్పీటీసీ చిగురుపల్లి శామ్యూల్, పార్టీ మండల కన్వీనర్ ప్రతాపనేని వాసు తదితరులున్నారు.

కన్నయ్యకు ప్రత్యేక పూజలు



కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న విజయరాజు

చింతలపూడి: రేచర్ల గ్రామంలో సోమవారం శ్రీ రుక్మిణీ సమేత శ్రీకృష్ణుని కల్యాణ మహోత్సవం కమనీయంగా జరిగింది. గ్రామంలోని యాదవ సంఘం ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణ తంతు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన వైఎస్సార్ సీపీ నియోజకవర్గ అభ్యర్థి కంభం విజయరాజు స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ జగ్గవరపు జానకిరెడ్డి, జెడ్పీటీసీ ఎం నీరజా సుధాకర్, సర్పంచ్ కె శివరామకృష్ణ, దేవాలయ కమిటీ సభ్యులు, యాదవ సంఘం నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

సరమ్మకు పట్టువస్త్రాల సమర్పణ



సరమ్మ తల్లికి పట్టువస్త్రాలు సమర్పిస్తున్న దృశ్యం

లింగపాలెం: లింగపాలెం గ్రామంలో సరమ్మ పేరంటాల ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి గురవాయిగూడెం శ్రీ మద్ది ఆంజనేయస్వామి ఆలయ కమిటీ చైర్మన్ కీసరి సరితా విజయ భాస్కర్‌రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం పట్టు వస్త్రాలు సమర్పించారు. మద్ది ఆలయ ఈవో ఆకుల కొండలరావు, ధర్మకర్తల మండలి సభ్యులు నూజివీటి ఏడుకొండలు, జెట్టి దుర్గమ్మ, పరపతి భాగ్యలక్ష్మి, మద్ది ఆలయ ప్రత్యేక ఆహ్వానితులు చిలుకూరి సత్యన్నారాయణరెడ్డి ఆధ్వర్యంలో అమ్మవారికి పట్టువస్త్రాలు, పండ్లు, పువ్వులు, గాజులు సమర్పించారు.

మహిళలకు క్రాంతిబాయి పురస్కారాల అందజేత



పురస్కారాలతో మహిళలను సత్కరించిన దృశ్యం

టి.నరసాపురం: బంజారా బజరంగీ భేరి సంఘం ఆధ్వర్యంలో కృష్ణాపురం గ్రామం నందు హోలీ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న 15 మంది మహిళలకు క్రాంతిబాయి పురస్కారాలు అందజేశారు. మాజీ సర్పంచ్ జరభల పున్నయ్య, కమిటీ సర్పంచ్ చందా నాయక్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వివిధ రంగాల్లో పనిచేస్తున్న బోడా విమలావతి, జరభల నాగమణి, భూక్యా కుమారి, భూక్యా సౌజన్య, భూక్యా అరుణ, ధారావత్ దుర్గమ్మ, రాములమ్మ, జరభల పార్వతి, కృష్ణలీలను క్రాంతిబాయి పురస్కారంతో ఘనంగా సత్కరించారు. జిల్లా నాయకులు భూక్యా నాగరాజు నాయక్, గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

'అనన్య' టీమ్ విజయోత్సవం



విలేకర్లతో మాట్లాడుతున్న డైరెక్టర్ ప్రసాద్‌రాజు

జంగారెడ్డిగూడెం: ప్రేక్షకుల ఆదరణే సినిమాకు ప్రాణమని అనన్య చిత్రం డైరెక్టర్ బి.ప్రసాద్‌రాజు అన్నారు. ఇటీవల విడుదలై ప్రేక్షకుల ఆదరణ పొందిన అనన్య చిత్రం విజయోత్సవ సంబరాలు ఇక్కడ పెద్ద ఎత్తున నిర్వహించారు. అనన్య చిత్రం యూనిట్ శనివారం రాత్రి సినిమా ప్రదర్శిస్తున్న స్థానిక శ్రీ రాజ రాజేశ్వరి టాకీస్‌లో ప్రేక్షకులతో కలిసి సినిమా వీక్షించారు. ఈ సందర్భంగా చిరంజీవి యువత అనన్య యూనిట్‌ను ఘనంగా సన్మానించారు. ప్రాంతీయ బ్రహ్మణ పరిషత్ ఆధ్వర్యంలో కూడా సినిమా బృందం సభ్యులను సత్కరించారు. చిత్ర దర్శకుడు ప్రసాద్ రాజు మాట్లాడుతూ చిన్న చిత్రాల విజయానికి ప్రేక్షకుల పెద్ద మనస్సే కారణం అన్నారు. హీరో జైరామన్ జుత్తిగ, హీరోయిన్ చందన, విలన్ అరవింద్, తదితరులు హాజరయ్యారు.

సరిహద్దులపై నిఘా

- ఎన్నికల వేళ సరిహద్దుల్లో 4 చెక్‌పోస్టుల ఏర్పాటు
- ప్రశాంత ఎన్నికల నిర్వహణే ధ్యేయంగా తనిఖీలు
- 3 షిఫ్టుల్లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు





కుక్కునూరులో తనిఖీలు చేస్తున్న దృశ్యం (ఫైల్)

బుట్టాయగూడెంలో రాత్రివేళ తనిఖీ చేస్తున్న నిఘా బృందం (ఫైల్)

బుట్టాయగూడెం: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. దీనిలో భాగంగా పోలవరం నియోజకవర్గ పరిధిలోని అంతరరాష్ట్ర సరిహద్దుల్లో పటిష్టమైన నిఘాను ఏర్పాటు చేశారు. జీలుగుమిల్లి, అశ్వారావుపేట సరిహద్దు చెక్‌పోస్ట్ తాటాకులగూడెం వద్ద, కుక్కునూరు, భద్రాచలం సరిహద్దుల్లో నిఘా పెంచారు. అలాగే కొయ్యలగూడెం టీటీడీ ఎదురుగా చెక్‌పోస్ట్, బుట్టాయగూడెం మండలం రామారావుపేట సెంటర్ వద్ద చెక్‌పోస్టను ఏర్పాటు చేశారు. పోలవరం, వేలేరుపాడు, టి. నర్సాపురం మండలాల్లో కూడా విస్తృత సోదాల కోసం సాంకేతిక పనులను సమకూర్చుకున్నారు. ఎన్నికల వేళ తెలంగాణ రాష్ట్ర సరిహద్దు నుంచి అక్రమంగా మద్యం, నగదు రవాణాను అరికట్టే విధంగా ప్రత్యేక చర్యలు చేపట్టారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఎన్నికల్లో మద్యం, డబ్బు ప్రలోభాలకు అడ్డుకట్ట వేసేలా ప్రణాళికలు రూపొందించారు.

నిరంతర నిఘా

రాష్ట్ర సరిహద్దు ప్రాంతాలను ఇప్పటికే పోలీస్ శాఖ తన ఆధీనంలోకి తెచ్చుకుంది. తెలంగాణ సరిహద్దులుగా ఉన్న జీలుగుమిల్లి మండలం తాటాకులగూడెం, కుక్కునూరు మండలంలోని వేలేరు, కొయ్యలగూడెం మండలంలోని టీటీడీ ఎదురుగా చెక్‌పోస్ట్‌లను ఏర్పాటు చేయడం జరిగింది. వీటి వద్ద నిరంతరం సోదాలు జరుగుతున్నాయి. ఒక్కొక్క చెక్‌పోస్టులో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఇద్దరు పోలీసులు, డిజిటల్ అసిస్టెంట్, వీడియోగ్రాఫర్‌తో పాటు మరో ఇద్దరు కలిపి ఆరుగురు బృందం షిఫ్టుల వారీగా తనిఖీలు చేస్తున్నారు. ముఖ్యంగా సరిహద్దు కూడలిలో ముమ్మరంగా వాహనాల తనిఖీ నిర్వహిస్తున్నారు. సరిహద్దు చెక్‌పోస్ట్‌లను ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, పోలవరం ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం.సూర్యతేజ సందర్శించి వాహనాల తనిఖీలను పరిశీలిస్తున్నారు. అదేవిధంగా పోలవరం డీఎస్పీ ఎస్.సురేష్‌కుమార్ రెడ్డి, జీలుగుమిల్లి సీఐ క్రాంతికుమార్ ఆధ్వర్యంలో సరిహద్దుల వద్ద తనిఖీలు ముమ్మరం చేస్తున్నారు.



జీలుగుమిల్లి చెక్‌పోస్ట్ వద్ద బస్‌లో తనిఖీ చేస్తున్న దృశ్యం

అణువణువునా శోధించేలా చర్యలు



సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించడమే ప్రధాన ధ్యేయంగా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అన్ని సరిహద్దుల్లో తనిఖీలు ఏర్పాటు చేశాం. తెలంగాణ ప్రాంతం నుంచి మద్యం, నగదు, ఇతర మాదక ద్రవ్యాలు, రవాణా చేయకుండా ప్రతి వాహనాన్ని తనిఖీ చేసేలా ఏర్పాటు చేశాం. సరిహద్దు ప్రాంతాల్లో బస్‌లు, కార్లు, ద్విచక్ర వాహనాలు, అణువణువునా సోధించేలా చర్యలు తీసుకుంటున్నాం.

– ఎం.సూర్యతేజ, ఐటీడీఏ పీఓ, ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కేఆర్‌పురం

ఆదివాసీ కొలుపు పండుగ



కొలుపు పండుగను నిర్వహిస్తున్న ఆదివాసీలు

కుక్కునూరు: ఆదివాసీల సంప్రదాయ పండుగల్లో ఒకటైన కొలుపు పండుగను సోమవారం మండలంలోని రెడ్డిగూడెం గ్రామంలో ఉత్సాహంగా నిర్వహించారు. ఆదివాసీలు డోలు, మద్దెలతో, మేళాలతో మేక పోతులను, కోళ్లను గ్రామ దేవతలకు నైవేద్యం అందించారు. పండుగనుద్దేశించి ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండలాధ్యక్షుడు సరియం ప్రసాద్ మాట్లాడుతూ పూర్వీకుల నుంచి వచ్చిన కొలుపు పండుగను ఆదివాసీలు కొనసాగిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పూజారులు పండా పుల్లయ్య, రామారావు, దేవరమ్మలు మడెం దుర్గ, పండా సుబ్బమ్మ, కొరసా కమ్మమ్మ, శీలం బుచ్చమ్మ, ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకులు నరసయ్య, రాము, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఆగమ పాఠశాలలో శ్రీలక్ష్మీ జయంతి వేడుకలు



ప్రత్యేక పూజలు అందుకున్న శ్రీలక్ష్మీదేవి

ద్వారకాతిరుమల: ఫాల్గుణ పౌర్ణమిని పురస్కరించుకుని ద్వారకాతిరుమల శివారు లక్ష్మీపురంలోని శ్రీవారి దేవస్థానం ఆగమ పాఠశాలలో శ్రీలక్ష్మీ జయంతి వేడుకలను ఆగమ విద్యార్థులు సోమవారం అట్టహాసంగా నిర్వహించారు. క్షీరసాగర మదనంలో ముందు హాలాహలం ఉద్భవించగా, చివరిలో లక్ష్మీమాత జన్మించినట్టు పురాణాలు చెబుతున్నాయని విద్యార్థులు తెలిపారు. భక్తితో అమ్మవారిని ఆరాధిస్తే లక్ష్మీకటాక్షం సిద్ధిస్తుందని పేర్కొన్నారు.

అన్నసమారాధన

కొయ్యలగూడెం: గవరవరంలోని శ్రీవిజయదుర్గమ్మ 18వ వార్షికోత్సవాల సందర్భంగా ఆలయ ధర్మకర్త పాతకోట నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం అన్నసమారాధన నిర్వహించారు. సుమారు 2 వేల మందికి పైగా భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. బయ్యనగూడెంలో శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ఫాల్గుణ మాసం ఉత్తరా నక్షత్రం సందర్భంగా స్వామివారికి విశేష అభిషేకాలు నిర్వహించారు. కొయ్యలగూడెంలోని టెంపుల్స్ సెంటర్లో అయ్యప్ప స్వామి మందిరం వద్ద అన్నసమారాధన నిర్వహించారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి

కామవరపుకోట: ప్రతి ఒక్కరూ ఎన్నికల కోడ్ అనుసరించి ప్రభుత్వం విధించిన నిబంధనలు పాటించాలని జంగారెడ్డిగూడెం డీఎస్పీ రవిచంద్ర అన్నారు. సోమవారం కొత్తూరులోని ఆర్‌అండ్‌బీ బంగ్లా దగ్గర ఏర్పాటుచేసిన ఎన్నికల చెక్‌పోస్ట్ నందు వాహనాలను తనిఖీ చేశారు. డీఎస్పీ మాట్లాడుతూ జంగారెడ్డిగూడెం డివిజన్ పరిధిలో ఎన్నికల సిబ్బంది, పోలీస్ సిబ్బంది సంయుక్తంగా వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

వైఎస్సార్ సీపీ అనుబంధ విభాగాల అధ్యక్షుల నియామకం

బుట్టాయగూడెం: పోలవరం నియోజకవర్గంలోని 7 మండలాల పరిధిలో వైఎస్సార్ సీపీ అనుబంధ విభాగాల అధ్యక్షులను నియమిస్తూ ఆ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి సోమవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. బుట్టాయగూడెం మండలంలో బీసీ సెల్ ప్రెసిడెంట్‌గా నాబోతు వెంకటరావు, ఎస్టీ సెల్ ప్రెసిడెంట్‌గా కోర్సా బాలకృష్ణ, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్‌గా ఈ.సూర్యప్రకాశరావు, మైనారిటీ సెల్ ప్రెసిడెంట్‌గా షేక్ మదీనా, యువజన విభాగం ప్రెసిడెంట్‌గా తాళ్లూరి ప్రసాద్, మహిళా విభాగం ప్రెసిడెంట్‌గా పెనుబోను కుమారి, రైతు విభాగం ప్రెసిడెంట్‌గా మడకం జంపాలరావు, వైఎస్సార్ సేవా దళ్ ప్రెసిడెంట్‌గా కుంజా భూమయ్య, విద్యార్థి విభాగం ప్రెసిడెంట్‌గా కోరం సుభాష్, వాణిజ్య విభాగం ప్రెసిడెంట్‌గా కపిలవాయి హరిసూర్యనారాయణ, ప్రచార విభాగం ప్రెసిడెంట్‌గా కుక్కల గోపాలకృష్ణను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

జీలుగుమిల్లి మండలంలో...

జీలుగుమిల్లి మండలం బీసీ సెల్ ప్రెసిడెంట్‌గా చిట్టిబొమ్మ శ్రీనివాస్, ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ కుంజా చిన్నరాముడు, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్‌గా ఆంద్రు రాంబాబు, మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ షేక్ అమీర్ వలి, యువజన విభాగం ప్రెసిడెంట్‌గా సూరిశెట్టి ఏసుబాబు, మహిళా విభాగం ప్రెసిడెంట్‌గా మొడియం వెంకటలక్ష్మి, రైతు విభాగం ప్రెసిడెంట్‌గా కొడారి వీరరాఘవులు, వైఎస్సార్ సేవాదళ్ ప్రెసిడెంట్‌గా భయ్యా వెంకటరావు, విద్యార్థి విభాగం ప్రెసిడెంట్‌గా అల్లి లక్ష్మణరావు, వాణిజ్య విభాగం ప్రెసిడెంట్‌గా పాలడుగుల వెంకట సురేష్, ప్రచార విభాగం ప్రెసిడెంట్‌గా సయ్యద్ ష్యాములా బాషా, పంచాయతీ రాజ్ విభాగం ప్రెసిడెంట్‌గా బొంతు రవితేజ, క్రిస్టియన్ మైనారిటీ సెల్ ప్రెసిడెంట్‌గా తాతి గంగులు నియమితులయ్యారు.

కొయ్యలగూడెం మండలంలో...

కొయ్యలగూడెం మండల బీసీ సెల్ ప్రెసిడెంట్‌గా మారిశెట్టి శ్రీనివాస్, ఎస్టీ సెల్ ప్రెసిడెంట్‌గా కురసం మురళీకృష్ణ, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్‌గా దూలపల్లి కాంతారావు, మైనార్టీ సెల్ ప్రెసిడెంట్‌గా షేక్ నాగూర్, యువజన విభాగం ప్రెసిడెంట్‌గా యడ్లపల్లి సురేష్, మహిళా విభాగం ప్రెసిడెంట్‌గా కోరం లక్ష్మి, రైతు విభాగం ప్రెసిడెంట్‌గా యార్లగడ్డ వెంకట రమణ, వైఎస్సార్ సేవాదళ్ ప్రెసిడెంట్‌గా యాంద్రపాటి శివ, విద్యార్థి విభాగం ప్రెసిడెంట్‌గా షేక్ సుబాని, వాణిజ్య విభాగం ప్రెసిడెంట్‌గా కొల్లూరి యశ్వంత్, ప్రచార విభాగం ప్రెసిడెంట్‌గా తొర్లపాటి వాసులను నియమించారు.

కుక్కునూరు మండలంలో...

కుక్కునూరు మండలంలో బీసీ సెల్ ప్రెసిడెంట్‌గా బట్టు రమేష్, ఎస్టీ సెల్ ప్రెసిడెంట్‌గా కుంజా నాగేశ్వరరావు, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ కొమ్ము వీరబాబు, మైనారిటీ సెల్ ప్రెసిడెంట్‌గా ఎస్‌కే కాశిం, యువజన విభాగం ప్రెసిడెంట్‌గా రాయి రవి, మహిళా విభాగం ప్రెసిడెంట్‌గా గాజుల రాజకుమారి, రైతు విభాగం ప్రెసిడెంట్‌గా మాగంటి శ్రీనివాసరావు, వైఎస్సార్ సేవాదళ్ ప్రెసిడెంట్‌గా ఉతుకూరి సతీష్, క్రిస్టియన్ మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ తుంగా రామకృష్ణ, విద్యార్థి విభాగం ప్రెసిడెంట్‌గా గంజి రాజు, వాణిజ్య విభాగం ప్రెసిడెంటుగా ఆచంట మాధవరావు, ప్రచార విభాగం ప్రెసిడెంట్‌గా మల్లెల నాగ ముత్తేశ్వరరావు, నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

వేలేరుపాడు మండలంలో...

వేలేరుపాడు మండలంలో బీసీ సెల్ ప్రెసిడెంట్‌గా కొమరాజు శ్రీను, ఎస్టీ సెల్ ప్రెసిడెంట్‌గా కొవ్వాసి వెంకటేష్, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ కురిమెళ్ల రమేష్, మైనార్టీ సెల్ ప్రెసిడెంట్‌గా షేక్ మౌలానా, యువజన విభాగం ప్రెసిడెంట్‌గా ఎస్‌కె ఆరీఫ్‌ఖాన్, మహిళా విభాగం ప్రెసిడెంట్‌గా సున్నం పుష్ప, రైతు విభాగం ప్రెసిడెంట్‌గా సాన్నేపల్లి శ్రీను, క్రిస్టియన్ మైనారిటీ సెల్ ప్రెసిడెంట్‌గా పుట్టి కృష్ణ, వైఎస్సార్ సేవాదళ్ ప్రెసిడెంట్‌గా మొండెం కుమార్, విద్యార్థి విభాగం ప్రెసిడెంట్‌గా బుడిపేట నాగరాజు, వాణిజ్య విభాగం ప్రెసిడెంట్‌గా ములిశెట్టి సీతారామ్, ప్రచార విభాగం ప్రెసిడెంట్‌గా కె.బాబూరావు, పంచాయతీరాజ్ విభాగం ప్రెసిడెంట్‌గా గార చక్రధర్‌రావులను నియమిస్తూ ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది.

టి.నర్సాపురం మండలంలో...

టి.నర్సాపురం మండలంలో బీసీ సెల్ ప్రెసిడెంట్‌గా గండబోయిన అచ్యుతరావు, ఎస్టీ సెల్ ప్రెసిడెంట్‌గా కురసం రవీంద్రబాబు, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్‌గా బొడ్డు శ్రీను, మైనార్టీ సెల్ ప్రెసిడెంట్‌గా షాన్ బాషా, యువజన విభాగం ప్రెసిడెంట్‌గా కన్నం సర్వేశ్వరరావు, మహిళా విభాగం ప్రెసిడెంట్‌గా పనుకుమారు రామకుమారి, రైతు విభాగం ప్రెసిడెంట్‌గా కలిపిడి సుబ్బారావు, వైఎస్సార్ సేవాదళ్ ప్రెసిడెంట్‌గా పులగం వసంత్ రెడ్డి, క్రిస్టియన్ మైనారిటీ విభాగం ప్రెసిడెంట్‌గా కొమ్ముగూరి డేవిడ్‌రాజు, విద్యార్థి విభాగం ప్రెసిడెంట్‌గా కాటూరి విజయ్ మణి గుప్త, పంచాయతీ రాజ్ ప్రెసిడెంట్‌గా అల్లూరి నందకుమార్, వాణిజ్య విభాగం ప్రెసిడెంట్‌గా వంటిపల్లి సుబ్రహ్మణ్యం, ప్రచార విభాగం ప్రెసిడెంట్‌గా పోసరపు నందియ్యలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

పోలవరం మండలంలో...

పోలవరం మండలంలో బీసీ సెల్ ప్రెసిడెంట్‌గా ఈదుపల్లి గణేష్, ఎస్టీ సెల్ ప్రెసిడెంట్‌గా కాటాల వెంకటేశ్వరరావు, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్‌గా ఈరనాల జాన్ కృష్ణ, మైనార్టీ సెల్ ప్రెసిడెంట్‌గా షేక్ షైంషా బాషా, యువజన విభాగం ప్రెసిడెంట్‌గా పోయం శ్యామ్, మహిళా విభాగం ప్రెసిడెంట్‌గా పిల్లంగల్ల దుర్గ, రైతు విభాగం ప్రెసిడెంట్‌గా సిద్ధన వెంకటరత్నం, వైఎస్సార్ సేవాదళ్ ప్రెసిడెంట్‌గా గవర వెంకటరామయ్య, క్రిస్టియన్ మైనారిటీ విభాగం ప్రెసిడెంట్‌గా వీరవల్లి రవిచంద్ర, విద్యార్థి విభాగం ప్రెసిడెంట్‌గా గుబ్బరాల సునీల్‌కుమార్, పంచాయతీ రాజ్ ప్రెసిడెంట్‌గా మేడూరి సత్యనారాయణ, వాణిజ్య విభాగం ప్రెసిడెంట్‌గా సింహాద్రి ఆంజనేయప్రసాద్, ప్రచార విభాగం ప్రెసిడెంట్‌గా గోకా చిట్టిరాజు, వేవర్ వింగ్ ప్రెసిడెంట్‌గా చెల్లూరి సూర్య వెంకట పోతురాజులను నియమిస్తూ ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది.

కనకదుర్గమ్మ జాతర మహోత్సవాలు ప్రారంభం



అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తున్న ఆలయ ధర్మకర్తలు, పెద్దలు



నూతన వస్త్రాలు సమర్పిస్తున్న బాలరాజు దంపతులు

బుట్టాయగూడెం: మండలంలోని రెడ్డిగణపవరంలో కనకదుర్గమ్మ, అన్నపూర్ణ విశ్వేశ్వర స్వామివారి 99వ ఉత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. తెల్లవారుజామున నాలుగున్నరకు విఘ్నేశ్వర పూజ, అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. ఆలయ ధర్మకర్త భౌమరాజు ధనంజయరాజు, పెద్దలు నూతన వస్త్రాలు సమర్పించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని దూప, దీప నైవేద్యాలతో పూజలు జరిపారు.

అమ్మవారి సేవలో...

జాతర మహోత్సవాల సందర్భంగా సోమవారం కనకదుర్గమ్మ అమ్మవారిని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు, రాజ్యలక్ష్మి దంపతులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి నూతన వస్త్రాలను సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా అన్నపూర్ణాదేవి, విశ్వేశ్వరస్వామి, ఆంజనేయస్వామి ఆలయాల్లో కూడా పూజా కార్యక్రమాలు జరిపారు. కనకదుర్గమ్మ ఆశీస్సులు తమకు మెండుగా లభించాలని బాలరాజు దంపతులు ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో అల్లూరి రత్నాజీరావు, ఎంపీటీసీ అల్లూరి రామ్మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

ఏపీయూఎస్ జిల్లా కార్యవర్గ సమావేశం

జంగారెడ్డిగూడెం: పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఏపీయూఎస్) కార్యాలయంలో సోమవారం జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవీ సత్యనారాయణ మాట్లాడుతూ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఉపాధ్యాయులకు రావాల్సిన పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని కోరారు. ఉద్యోగ విరమణకు దగ్గర్లో ఉన్న ఉపాధ్యాయులకు, చంటి బిడ్డల తల్లులకు ఎన్నికల విధుల నుంచి, పదో తరగతి మూల్యాంకన విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయులు కె.వేదాంత కుమార్, సిద్దా రాంబాబు, లక్ష్మణ స్వామిలను సత్కరించారు.

వలంటీర్లను చూస్తే.. పవన్, చంద్రబాబుకు దడ

- వైఎస్సార్ సీపీ పోలవరం ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మి
- గవరవరం, చొప్పరామన్నగూడెం, పొంగుటూరు గ్రామాల్లో ప్రచారం



కొయ్యలగూడెం మండలం గవరవరంలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే బాలరాజు, రాజ్యలక్ష్మి దంపతులు

కొయ్యలగూడెం: వలంటీర్లను చూస్తుంటే చంద్రబాబు, ఆయన దత్త పుత్రుడు పవన్‌కళ్యాణ్‌కు వెన్నులో దడ పుడుతుంది అని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు, వైఎస్సార్ సీపీ పోలవరం ఎమ్మెల్యే అభ్యర్థి రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. గవరవరం, చొప్పరామన్నగూడెం, పొంగుటూరు గ్రామాల్లో సోమవారం వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ వలంటీర్లపై టీడీపీ నేతలు చేస్తున్న కామెంట్లు జుగుప్సాకరంగా ఉన్నాయన్నారు. వలంటీర్లను ఉగ్రవాదులు, జిహాదీలు, స్లీపర్ సెల్స్‌తో పోల్చుతూ అత్యంత అవమానకరంగా మాట్లాడడం నీచమైన రాజకీయానికి నిదర్శనంగా నిలిచిందన్నారు. తాను అధికారంలోకి వస్తే వలంటీర్ల వ్యవస్థ నడుం విరగ్గొడతాను, వలంటీర్ల వ్యవస్థ రూపుమాపుతా అని ఒకరిని మించి ఒకరు అవాకుల చవాకులు పేలుతుండడం బాధాకరం అన్నారు. వలంటీర్ల వ్యవస్థను రద్దు చేసి మళ్లీ జన్మభూమి కమిటీలను తీసుకురావాలనే ఆలోచన వారిలో ఉందని, వారు అధికారంలోకి రావడం కల్ల అని జోస్యం పలికారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అవినీతి లేకుండా అర్హులందరికీ అమలు చేసిందని ఇందుకు వారధిలా వలంటీర్లు నిలబడ్డారన్నారు. రూ.5 వేల గౌరవ వేతనంతో వలంటీర్లు సమాజంలో నిస్వార్థంగా సేవ చేస్తున్నారని అన్నారు. కోవిడ్ మహమ్మారిని ఎదురొన్ని ఫ్రంట్ లైన్ వారియర్స్‌గా వలంటీర్లు నిలిచిన విషయం మనందరికీ తెలిసిందేనన్నారు. ఆ రోజుల్లో టీడీపీ నేతలు హాయిగా నిద్రపోతూ ఇళ్లకే పరిమితమైతే ఇదే వలంటీర్లు రాష్ట్ర వ్యాప్తంగా గడపగడపకూ సేవలందించిన విషయం మనం గుర్తుంచుకోవాలన్నారు. టీడీపీ, జనసేనలకు తొత్తుగా పచ్చ మీడియా వ్యవహరిస్తూ దుర్మార్గపు రాతలతో వలంటీర్ల కడుపులు కొడుతోందని రెండు నెలల్లో మళ్లీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత అన్యాయానికి గురైన వలంటీర్లను గుర్తించి తిరిగి పునరుద్ధరిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మద్దిపాటి రాజకుమార్‌తో చర్చలు జరిపారు. రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పోతన తాతారావు, మండల కన్వీనర్ గొడ్డటి నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీ మట్టా సత్తిపండు, సర్పంచ్ పసుపులేటి రాంబాబు, ఎంపీటీసీలు బిరుదుగడ్డ రత్నకుమారి, చిరువురి కళావతి, నేలపోలు దుర్గారావు, చీమకుర్తి సత్యనారాయణ, గంటా రమేష్, కసుకుర్తి వేణు, తగరం ఆశీర్వాదం, బిరుదుగడ్డ ప్రేమ్ కుమార్, మిరియాల వెంకటపతి, దూలపల్లి రాయుడు, చిరుమూరి శ్రీనివాస్, చిలకంటి రాము, తగరం విజయకుమార్, తోట శ్రీను, గేలం శ్రీను, తానేటి రాజు, కైకవరపు గోపి, తదితరులు పాల్గొన్నారు.

నూకాలమ్మ ఆలయంలో 61వ చండీహోమం



ఆలయంలో చండీహోమం నిర్వహిస్తున్న దృశ్యం

జంగారెడ్డిగూడెం: పట్టణంలోని నూకాలమ్మ అమ్మవారి దివ్యసన్నిధిలో పౌర్ణమి సందర్భంగా చండీహోమం నిర్వహించారు. తొలుత ఆలయ మండపంలో విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనం, మహా సంకల్పం, మండపారాధన, అమ్మవారికి షోడశోపచారాలతో పూజాదికాలు నిర్వహించారు. అనంతరం యాగశాలలో 61వ చండీహోమం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలకు పలువురు దంపతులు ఉభయధారులుగా వ్యవహరించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ రాజాన సత్యనారాయణ(పండు) తెలిపారు. ఆలయ ప్రధాన అర్చకులు మనోజ్ శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ఆధ్యాత్మిక వేత్త పీవీ కృష్ణారావు మాట్లాడుతూ ఫాల్గుణ పౌర్ణమినే వసంతోత్సవమని, మదనోత్సవమని, హోలికా దహనం అని కూడా వ్యవహరిస్తుంటారని తెలిపారు.



కొయ్యలగూడెంలో హోలీ వేడుకల్లో రాజ్యలక్ష్మి, మహిళా నేతలు



కుక్కునూరులో రంగులు చల్లుకుంటున్న దృశ్యం

మతసామరస్యాన్ని చాటే హోలీ

కొయ్యలగూడెం: కుల మతాలకు అతీతంగా హోలీ వేడుకలు నిర్వహించుకోవడం మతసామరస్యాన్ని చాటుతోందని వైఎస్సార్ సీపీ పోలవరం ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. హోలీ వేడుకలను సోమవారం మండల వ్యాప్తంగా ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. కొయ్యలగూడెంలో రాజ్యలక్ష్మి, మార్వాడి స్త్రీలతో, మహిళా ప్రజాప్రతినిధులతో కలిసి రంగులు జల్లి శుభాకాంక్షలు తెలిపారు. స్టేట్ ఫుడ్ కమిషన్ మెంబర్ గంజిమాల దేవి, వైస్ ఎంపీపీ మట్టా వనజ లక్ష్మి, గవరవరం, దిప్పకాయలపాడు సొసైటీల చైర్‌పర్సన్లు యెగ్గిన వెంకటలక్ష్మి, గొడ్డటి రాణి, బయ్యన్నగూడెం సర్పంచ్ లింగిశెట్టి అనంతలక్ష్మి, నిడదవోలు రాజ్యలక్ష్మి, ఎంపీటీసీ ఘంటసాల శీనమ్మ పాల్గొన్నారు.

ఘనంగా హోలీ వేడుకలు



టి.నరసాపురం విజన్ స్కూల్‌లో హోలీ వేడుకలు

టి.నరసాపురం: కుల, మత, వర్గ భేదాలు లేకుండా ఇంద్రధనస్సుగా ఏకం చేసే పండుగ హోలీ అని విజన్ యూపీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు పురం శ్రీనివాస్ అన్నారు. పాఠశాల ఆవరణలో విద్యార్థినీ విద్యార్థులు రంగునీళ్లు చిమ్ముకుంటూ హోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు.

కుక్కునూరు: మండలంలో పిల్లలు, పెద్దలు రంగులు చల్లుకుంటూ హోలీ పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు.